
# క్రీ॥శ 1600 నుండి ఇప్పటి వరకు క్రైస్తవ్యం వ్యాపించిన విధానం

**గమనిక:** మీరు ఈ అధ్యయనానికి ముందు H4a1 మరియు H4a2 పాఠాలు చదవండి. పిల్లలకు బోధించేవారు H4a3 ని చదవాలి.

**1. క్రైస్తవ్యం యొక్క చరిత్రను బోధించదానికి ప్రార్థన మరియు దేవుని వాక్యంతో సిద్ధపడండి.**

**ప్రార్థన:** "ప్రభువైన యేసూ, ఈ లోకంలో నీవు చేసిన కార్యాలను తెలుసుకోవడానికి మరియు సువార్తను ఇతరుల వద్దకు తీసుకొని వెళ్ళడంలో మా పాత్ర ఏమిటో గ్రహించడానికి నాకూ, మా సంఘానికి సహాయం చేయండి."

**20 వ శతాబ్ధములో, ప్రపంచ జనాభానుండి చుఱుకైన క్రైస్తవుల శాతము.**




ప్రపంచంలో క్రైస్తవ జనాభా 0% నుండి 2.5%కి పెరగడానికి 18 శతాబ్దాల కాలం పట్టింది.
క్రీ॥శ 1900 నాటికి కేవలం 70 సంవత్సరాలలో 2.5% నుండి 5%కి పెరిగింది.
అయితే 5% నుండి 11.2%కి పెరగడానికి కేవలం 30 సంవత్సరాలే పట్టింది.

## బైబిల్ అధ్యయనం

**అపొ.కా. 6:5–7 చదవండి:** నాయకులు సాధారణ క్రైస్తవులను శక్తి సామర్థ్యాలతో నింపినప్పుడు సువార్త విషయంలో ఏం జరిగిందో చూడండి. (జవాబు: వారు సువార్తను ఎంతో దూరం తీసుకొని వెళ్ళారు. మరెంతో మంది విశ్వాసులయ్యారు.)

**అపొ.కా. 8:1–8 చదవండి:** అధికారులు క్రైస్తవులకు వ్యతిరేకంగా శతృత్వం బూనినప్పుడు సువార్త ఏవిధంగా వ్యాపించిందో చూడండి. సంఘం ఏం చేయాలని పరిశుద్ధాత్ముడు కోరుతున్నాడో, దాని ద్వారా ఇతరులు మంచినెలా నేర్చుకొంటారో **అపొ.కా. 12:24 నుండి 13:5**లో చూడండి.

నిర్లక్ష్యం చేయబడిన జనాంగాలలోకి వెళ్ళినవారు చేసిన ముఖ్యమైన పనులేమిటో అపొ.కా. 14:21–23లో చూడండి.

- వారు దేనిని గూర్చి మాట్లాడారు? *(21 వచనం)*
- వారెటువంటి ప్రదేశాలకు వెళ్ళారు?
- వారు నూతన విశ్వాసుల కొరకు ఏం చేశారు? *(22 వచనం)*
- నూతన క్రైస్తవులకు ఎటువంటి నాయకులు కావాలి? *(23)*
- మిషనెరీలు వెళ్ళిపోయిన తర్వాత క్రొత్త సంఘాలను ఎవరు నడిపించారు?

## క్రీ॥శ 1600 నుండి 1900 వరకు

క్రైస్తవులందరు బైబిల్ సంపాదించడానికి మరియు దానిని చదవడానికి ఆత్మీయ మరియు సాంస్కృతిక పునరుజ్జీవనం సహాయం చేసింది. దీని వల్ల అనేక ప్రభావాలు కనిపించాయి :

- వేలాదిమంది ఐరోపావాసులు యేసునందలి నిజమైన విశ్వాసాన్ని కనుగొన్నారు మరియు అనేక సంఘాచారాలనుండి విముక్తి పొందారు.
- ఉత్తర ఐరోపా వారు రోమా ప్రభుత్వానికి, పోప్‌కూ వ్యతిరేకంగా ఉద్యమించారు. మఠాలను ధ్వంసం చేసి ప్రొటెస్టెంట్ మత సంస్కరణలను ప్రారంభించారు.
- జర్మనీ మరియు ఇంగ్లాండ్ దేశాలలోని ప్రొటెస్టంట్ క్రైస్తవులు ప్రపంచంలోని తీరప్రాంతాలెన్నింటికో మిషనెరీలను పంపారు.
- క్యాథోలిక్కుసేనలు దక్షిణ అమెరికాను జయించగా, అనేక మంది ప్రొటెస్టెంటులు ఉత్తర అమెరికాకు వలస వెళ్ళారు. అక్కడ వారు అనేక మతశాఖలను ప్రారంభించారు.
- అయితే హేతువాదం (మానవ తర్కం మీద ఆధారపడిన వాదం) ఐరోపా వాసులలో క్రైస్తవ్యం యొక్క స్థానాన్ని ఆక్రమించింది.

## మార్టిన్ లూథర్

క్యాథొలిక్ సన్యాసి అయిన లూథర్ క్రొత్త నిబంధనను చదివి, దేవుడు ప్రజలను వారి విశ్వాసాన్ని బట్టి మాత్రమే రక్షిస్తాడని కనుగొన్నాడు. ఐరోపా క్రైస్తవులు తిరిగి దేవుని వాక్యాన్ని ఆశ్రయించి తమ నమ్మకాలను పరీక్షించుకొని తాము పాటించవల్సిన ఆచారాలను ఎన్నుకోవాలని పిలుపునిస్తూ అతడు “నైంటీఫైవ్ థీసిస్” అనే పుస్తకాన్ని 1517లో వ్రాశాడు. క్యాథోలిక్కు పోప్ అతనిపై నిషేధం విధించినప్పుడు అతడు దాక్కోవలసి వచ్చింది. దేవుని వాక్యాధారంగా లూథర్ వెలిబుచ్చిన అభిప్రాయాలు ఐరోపాలో ఎంతో ప్రభావాన్ని చూపాయి, మరియు ప్రొటెస్టెంట్ మత సంస్కరణలకు బలమిచ్చాయి. ఈనాడు కూడ ప్రొటెస్టెంట్ వారిలో అనేక డినామినేషన్‌ల వారు దేవుని వాక్యం వైపు తిరగవల్సిన అవసరం ఉంది.

## 20వ శతాబ్దం

ఐరోపా వారి నియంతృత్వం నుండి బయటపడిన ఉత్తర అమెరికా వారు బైబిల్‌ను 1000 కన్నా ఎక్కువ భాషలలోకి అనువదించారు. మరియు తమ డినామినేషన్‌లను అనేక దేశాలలో స్థాపించారు. దాని ఫలితాలు.

- వారు అనేక స్వతంత్ర, సౌవార్తీకరణ మిషనెరీ సంస్థలను స్థాపించారు.
- అనేక దేశాలలో జాతీయ సంఘాలు తమ తమ స్వంత మిషనెరీలను పంపుతూ స్వదేశంలో స్వతంత్ర ప్రతిపత్తిగల సౌవార్తిక సంస్థలుగా మారాయి.
- చైనాలోని “గృహ కూడికల ఉద్యమం” అధికారులు ఎంత అణచివేసనా ఎంత హింసించినా వేగంగా విస్తరించింది.
- సౌవార్తీకరణ క్రైస్తవ్యం ఈనాడు ప్రపంచ మంతటా అతి వేగంగా విస్తరిస్తున్న ఉద్యమం.
- ఎక్కువ మంది క్రైస్తవులు చైనా, దక్షిణాసియా, ఆఫ్రికా దక్షిణ అమెరికా మరియు ఇండోనేషియాలో నివసిస్తున్నారు.

## 21వ శతాబ్ద ప్రారంభం

ఎన్నో దేశాలలోని క్రైస్తవులు ప్రస్తుతం నిర్లక్ష్యంగా వదిలేయబడిన ప్రజలలోకి వెళ్ళి వారికి సువార్త నందించి, యేసుకొరకు వారిని సంపాదించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది క్రైస్తవ్యం మీద క్రింది ప్రభావాలు చూపుతున్నది.

- స్వతహాగా, స్వతంత్రంగా సంఘ స్థాపన ఉద్యమాలు ప్రారంభమయ్యాయి.
- చాలా మంది తమ మాతృభాషలో దేవుని వాక్యం నేర్చుకొంటున్నారు.
- చాలా మంది విశ్వాసులు సనాతన సంప్రదాయాలనుండి విడుదలపొంది ప్రేమలో, ప్రార్థనలో, సహవాసంలో, దయలో మరియు సౌవార్తీకరణలో యేసుకు లోబడుతున్నారు.
- చాలా సహవాసాలలోని సభ్యులు తమ స్వంతవారినే ఆత్మీయ నాయకులుగా ఎన్నుకొంటున్నారు.
- ప్రజలు తమ స్వంత సంస్కృతీ సంప్రదాయాలననుసరించి వివిధ పద్ధతులలో వివిధ ఆచారాలలో ఆరాధిస్తున్నారు.

**2. రాబోయే వారం కొరకు మీ జత పనివారితో కలసి కార్యక్రమాలను రూపొందించుకొండి :**

విశ్వాసులలో ఎవరికి తమ మాతృభాషలో బైబిల్ లేదో కనుగొనండి. వారికి అందుబాటులో వారు కొనగలిగిన ధరలో వారికవసరమైన బైబిల్‌లను సంపాదించే ప్రయత్నం చేయండి.

ఏ విశ్వాసులు చదవలేరో తెలుసుకొని వారు తమ బైబిళ్ళను చదవడం నేర్చుకొనేలా చూడండి.

విశ్వాసులు మనస్ఫూర్తిగా యేసుకు లోబడి, ఇతరులు కూడ లోబడేలా చేయకుండా ఏ సంఘ, సంప్రదాయాలు అడ్డంకులవుతున్నాయో అందరు కలిసి చర్చించండి. చాలా వరకు సంఘ సంప్రదాయాలు ఇతర సంస్కృతులు నుండే వస్తాయి.

ఇతరులు మీ సంఘానికి విరాళంగా ఇచ్చే ధనం మీద మీ సంఘం ఎంతవరకు ఆధారపడుతుంది మరియు స్వయం సమృద్ధి సాధించడానికి ఎటువంటి ప్రణాళికలను సిద్ధపర్చుకొంటుంది అనే అంశాలను చర్చించండి.

తమ అవసరతల కొరకు దేవున్ని నమ్మేవారిని దేవునిపై ఆధారపడేవారిని దేవుడు ఆశీర్వదిస్తాడు. మీ సమీపంలోని ఏ తెగ వారిలో లేదా ఏ జాతివారిలో ఇంకా సువార్త వ్యాపించలేదో గమనించి ప్రార్థించి, మీలో ఎవరైనా మిషనరీలుగా వారి మధ్యకు వెళ్ళగలరేమో, వారికేదైనా సహాయం చేయగలరేమో చర్చించండి ప్రణాళికను రూపొందించుకొండి.

మీరు శిక్షణ ఇచ్చి కాపరులను నియమించిన సంఘాలు కూడ సువార్త సేవలో పాల్గొనడానికి సహాయం చేయండి.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని తయారు చేసుకొండి.**

సువార్త ఏవిధంగా వ్యాపిస్తుందో తెలుపుతూ ఈ పాఠం మొదటిభాగంలో ఇవ్వబడిన వాక్యభాగాలను విశ్వాసులు చదివి చర్చించేలా చూడండి.

గత 400 సంవత్సరాల క్రైస్తవ చరిత్రలో విశ్వాసులు సువార్తను ఇతరులతో ఎలా పంచుకొన్నారో వివరించండి.

మిషనరీలుగా పనిచేసిన విశ్వాసులు తమ జీవితంలోనూ, సేవలోనూ దేవుడు చేసిన కార్యాలను వివరించాలి.

గృహ కూడికలలోనూ మరియు బైబిల్ స్టడీ బృందాలలోనూ దేవుడు ఏవిధంగా సహాయం చేశాడో విశ్వాసులు సాక్ష్యమివ్వాలి.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న నాటికను ప్రదర్శించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి అ॥కా 20:7 చదవండి. ప్రభురాత్రి భోజనాన్ని క్రమంగా తీసుకొన్న ఆది సంఘాల మాదిరిని చాలా మంది విశ్వాసులు క్రైస్తవ్యం యొక్క ప్రారంభ దినాలనుండే అనుసరించారని వివరించండి.

ఇద్దరు లేదా ముగ్గురు చిన్న చిన్న గుంపులుగా ఏర్పడి ప్రణాళికలను తయారుచేసుకొని, ప్రార్థించి ఒకరినొకరు బలపర్చుకోవాలి.

అందరు కలిసి మార్కు 4:31–32 ను కంఠస్థం చేయాలి. ఈ సందర్భంలో యేసు దేవుని రాజ్యాన్ని వర్ణిస్తున్నాడని ముందుగా చెప్పండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net